# GOVERNMENT DEGREE COLLEGE, AGRAHARAM

**RAJANNA SIRCILLA- DIST. -505302**

***(Re-accredited with B Grade by NAAC and ISO 9001: 2015 Certified)***

## Department of Library

## Significant Achievements 2021-22

1. **Contributed for increase in College admissions. Motivated the students to choose GDC, Agraharam for their degree course and for quality education. College Principal Dr. V. Srinivas appreciated the team for their sincere efforts towards increasing the College admissions.**










# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే చేరండి

● డీఐఈవో మోహన్

సిరిసిల్లకల్చరల్: ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు అగ్రహారంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోనే ప్రవేశాలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. సంప్రదాయ డిగ్రీ కోర్సులతో పాటు ఉపాధి, ఉద్యోగావకాశాలకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను విరివిగా నిర్వహిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంచుకుంటే విద్యార్థుల భవిష్యత్తుకు ఉపకరిస్తుందన్నారు. జిల్లాలోనే నాక్ గుర్తింపు పొందడంతో పాటు ఐఎస్‌వో సర్టిఫికెట్ పొందిన సంస్థగా ప్రభుత్వ కళాశాల మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిందని వెల్లడించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తిరుకోవెల శ్రీనివాస్ మాట్లాడుతూ, మూడు దశాబ్దాలకు పైగా ఉన్నత విద్యారంగంలో ఎంతోమందిని తీర్చిదిద్దిన ఘనత కళాశాలకు ఉందన్నారు. ఆధునిక డిజిటల్ గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలలు, విశాలమైన తరగతి గదులు, ఆటస్థలంతో పాటు అనుభవం, నిష్ణాతులైన అధ్యాపకులతో బోధన జరుగుతోందన్నారు. పరిశోధనాసక్తిని పెంచే జిజ్ఞాస, సామాజిక సేవ, నాయకత్వానికి ఎన్ఎస్ఎస్ యూనిట్, సాంస్కృతిక ప్రతిభా సామర్థ్యానికి మెరుగుపెట్టే 'యువతరంగం' తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. పోటీ పరీక్షలకు సంసిద్ధం చేసే దిశగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని, యూనివర్సిటీ స్థాయిలో ప్రథమంగా నిలిచినవారికి నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత విద్యాసంవత్సరానికి డిగ్రీ ప్రవేశాలు దోస్త్ వెబ్‌సైట్ ద్వారా జరుగుతున్నాయని ఇందుకోసం కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ద్వారా ఉచితంగా ప్రవేశాలు పొందవచ్చునన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని వివిధ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఐఈవో మోహన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

సాక్షి SAKSHI TELUGU DAILY Wed, 07 July 2021
https://epaper.sakshi.com/c/61634154

